జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 20 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5



## ముదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక శిక్షల శాతం మరింత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలతో కేసుల దర్యాప్తు చేపట్టాలని పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు.శుక్రవారం ముదిగొండ,బోనకల్,చింతకాని పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో




## సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

- డిస్ట్రిబ్యూషన్ కాలువ భూ సర్వే పనులు పూర్తి చేయాలి
- సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతి, పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు.సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ స మస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, మంత్రివర్యుల సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు.యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని,దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాల కుంట వ ద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి

మిగతా 2 లో...




## ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## 54వ డివిజన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న పార్కును సందర్శించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ నగరంలోని 54వ డివిజన్ పరిధిలో నిర్మాణం జరుగుతున్న పార్కును సందర్శించారు. నగరవాసులు ఆరోగ్యకరమైన వాతావరణంలో నడక చేయడానికి అనువుగా పార్కులో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఇంటర్ కనెక్టెడ్ పాత్ వే,పార్కు సుందరీకరణ పై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. పార్కులో పచ్చదనం పెంపొందించేలా అహ్లాదకరంగా ఉండేలా మొక్కలు నాటాలని, ఆ మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పార్కు నిర్మాణ పనులు రాబోయే దీపావళి పండుగకు ముందుగానే పూర్తవ్వాలని, నాణ్యత ప్రమాణాలు

మిగతా 2 లో...





## అతను చేసిందే వైద్యం....
# అతనో లోకల్ శంకర్ దాదా ఆర్.ఎం.పి.,

- వచ్చిరాని వైద్యంతో గిరిజన ప్రజలకు తప్పని ఇక్కట్లు
- ఇనుప బెడ్ పై పేషెంట్లకి వైద్యం

"బోనకల్ మండలం ఆల్లపాడు గ్రామానికి చెందిన ఓ ఆర్ ఎంపి వైద్యుడు ఆ గ్రామంలో వచ్చిరాని వైద్యంతో స్థానిక ప్రజలకు వైద్యం చేస్తూ ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళటానికి కారణమయ్యాడు. గతంలో ఆల్లపాడు గ్రామంలో డెంగ్యూ జ్వరాలు విపరీతంగా ఉన్న సమయంలో పైసలకు కక్కుర్తి పడి నేను మెరుగైన వైద్యం అందిస్తానంటూ ఎంతోమందికి ఓవరోస్ మందులిచ్చి వాళ్ల ప్రాణం మీదికి తీసుకొచ్చాడు."



పేషెంట్ల కోసం వాడుతున్న ఐరన్ బెడ్

● బోనకల్, ప్రజాజ్యోతి

2 లో...

# ముదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

(మొదటి పేజీ తరువాయి...)

సమీక్ష సమావేశం జరిగింది.సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు.కమ్యూనిటీ పోలీసింగ్ కు ప్రాధన్యత ఇవ్వాలని అన్నారు.నేరాల నియంత్రణ, కేసు దర్యాప్తులు, ప్రజా భద్రత కోసం అమలు చేస్తున్న ప్రత్యేక చర్యలకు సంబంధించిన కీలక అంశాలపై ప్రతేక దృష్టి సారించాలని అన్నారు. అక్రమ రవాణా,దందాలు, అసాంఘిక కార్యకాలాపాలపై కఠినంగా వ్యవహారించాలి ఆదేశించారు. నేరాల నియంత్రణలో మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల మనసులు చూరగొనాలని అన్నారు. ప్రజలకు ధైర్యం కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను అనుసరించాలంటూ దాని ప్రాధాన్యాన్ని వివరించారు.స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు డివిజన్ పోలీస్ అధికారులు నిర్వహించాలని సూచించారు.పోలీస్ అధికారుల పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శించి, పనితీరును సమీక్షించి,స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని, అదేవిధంగా, నేర పరిశోధనలు మరియు అరెస్టులలో సహాయపడే సిసిటివి కెమెరాలతో సహా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు.డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణిని ఎదుర్కోవడానికి, అవగాహన మరియు నివారణను పటిష్టమైన సాంకేతిక చర్యలను అమలు చేయాలని అధికారులను కోరారు.విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, పెట్రోలింగ్ ను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.యువత మాదకద్రవ్యాల వ్యసనం మరియు నేర కార్యకలాపాలకు బలైపోకుండా నిరోధించడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండేలా సెక్టర్ పోలీస్ ఆఫీసర్లు ముందస్తు, సమాచారం, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రజా భద్రతను పెంపొందించే ప్రయత్నంలో, చోరీ కేసుల్లో నిందుతులను అరెస్టు చేయడం,అలవాటు పడిన నేరస్థులను ట్రాక్ చేయడం మరియు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా రైతులకు అందించే యూరియా పంపిణి సమయంలో సమస్యలు తల్లెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సమావేశంలో సిసిఆర్బి ఇన్స్పెక్టర్ స్వామి, మురళి, ఎస్సై లు పాలొన్నారు.

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు ,నీటిపారుదల శాఖ అధికారులు,ఫారెస్ట్ అధికారులు,రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అతను చేసిందే వైద్యం.... అతనో లోకల్ శంకర్ దాదా ఆర్.ఎం.పి.,

**బోనకల్, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి):** బోనకల్ మండలం ఆల్లపాడు గ్రామానికి చెందిన ఓ ఆర్ ఎంపి వైద్యుడు ఆ గ్రామంలో వచ్చిరాని వైద్యంతో స్థానిక ప్రజలకు వైద్యం చేస్తూ ఎంతో మంది ప్రాణాయాపయస్థితిలోకి వెళ్ళటానికి కారణమయ్యాడు. గతంలో ఆల్లపాడు గ్రామంలో డెంగ్యూ జ్వరాలు విపరీతంగా ఉన్నసమయంలో పైసలకు కక్కుర్తి పడి నేను మెరుగైన వైద్యం అందిస్తానంటూ ఎంతోమందికి ఓవర్డోస్ మందులిచ్చి వాళ్ల ప్రాణం మీదికి తీసుకొచ్చాడు.ఆ ఊరిలో తను చేసే వైద్యం సరిగా లేకపోవడంతో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో తనతో ఎవరు పెద్దగా వైద్యం చేయించుకోకపోవడంతో.... ఆయన వైద్య వృత్తిని బోనకల్ మండల కేంద్రానికి మార్చాడు. బోనకల్ మండల కేంద్రంలో గిరిజన కాలనీ పక్కన సొంత బిల్డింగ్ కట్టుకొని నేను ఆర్ఎంపి వైద్యున్ని అంటూ ఇక్కడ ప్రచారం చేసుకుని స్థానిక గిరిజనులకు వైద్యం చేస్తానంటూ.. మండల కేంద్రంలో వైద్యం మొదలెట్టాడు... గత కొన్ని రోజుల క్రితం ఓ గిరిజన బాలుడికి జ్వరం వచ్చిందని వెళితే ఆ బాలుడికి ఓవర్డోస్ ఇంజక్షన్లు ఇవ్వడంతో ఆ బాలుడు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ బాలుడు తల్లిదండ్రులు గత్యంతరం లేక ఖమ్మం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు అక్కడ ఆ బాలుడికి సీరియస్ గా ఉందని స్థానిక ఆర్ఎంపి వైద్యుడు చేసిన ఇంజక్షన్ల వల్ల బాలుడు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లేడని ఖమ్మం ప్రైవేటు వైద్యులు చెప్పారు అక్కడే కొన్ని రోజులు ఆ బాలుని ఐసీఏలో వైద్య చికిత్స చేసినప్పటికీ అక్కడి వైద్యులు మీ బాలుడు బ్రతకడం కష్టమని మీరు తక్షణమే హైదరాబాద్ తీసుకెళ్లాలని చెప్పడంతో ఆ బాలుడు తల్లిదండ్రులు బోరును విలపిస్తూ అప్పటికప్పుడు హైదరాబాదు తీసుకెళ్లి ఆ బాలుని రక్షించుకున్నారు. అలాగే స్థానిక గిరిజన గర్భిణీ మహిళలకు జ్వరం వచ్చిందని ఆర్ఎంపి వైద్యుడు దగ్గరికి వెళ్తే కనీసం గర్భిణీ స్త్రీకి ఎలా వైద్యం చేయాలో తెలుసుకోకుండానే ఆమెకు ఓవర్డోస్ మందులు ఇచ్చాడు దీంతో ఆ గర్భిణీ స్త్రీ మహిళలకు కూడా సీరియస్ కావడంతో ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి ఆమె కుటుంబ సభ్యులు రక్షించుకున్నారు. ఆర్ఎంపి వైద్యుడు ఇంట్లో పేషెంట్లను పడుకోవటానికి వాడే బెడ్ ని చూస్తే అర్థమవుతుంది తను ఎంత నిర్లక్ష్యంగా వైద్యం నిర్వహిస్తున్నాడనీ ఎందుకంటే కనీసం పేషెంట్ ని పడుకోబెట్టడానికి ఒక ఐరన్ మంచం వేసి దానిమీద కనీసం మెత్తటి బెడ్ కూడా లేకుండానే వైద్య సేవలు అందిస్తూ ఉంటాడని స్థానిక ప్రజలు చెబుతున్నారు,ఇలాంటి ఆర్.ఎం.పి వైద్యుల వల్ల ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోవడం ఖాయమని ఇలాంటి వైద్యులపై సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఇలాంటి వారి చేత వైద్య సేవలు మాన్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## 54వ డివిజన్ పరిధిలో నిర్మాణం లో ఉన్న పార్కును సందర్శించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

(మొదటి పేజీ తరువాయి...)

పాటించడంలో ఎలాంటి రాజీ పడకుండా అందంగా, అహ్లాదకరంగా, ప్రజలకు అనువుగా తీర్చిదిద్దాలని కమిషనర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అదేవిధంగా పార్కులో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన డ్రైనేజి సదుపాయాలు కల్పించాలనీ ఆదేశించారు.తదనంతరం కమిషనర్ ఖానాపురంలో నిర్మాణం జరుగుతున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న భవన నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంతవరకు పనులు పూర్తి అయ్యాయో, మిగిలిన పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు ఈ సెంటర్ తొందరగా ప్రారంభం కావాలని, అవసరమైన వసతులు అన్నీ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నగర ప్రజల సౌకర్యార్థం పార్కులు,ఆరోగ్య కేంద్రాలు, మౌలిక వసతుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని,పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



## ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ కి తోడుగా నేలకొండపల్లి లో సంతకాల సేకరణ.

- రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజని



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలోని 262 బూత్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ బాయ్,కో.ఇంచార్జ్ లు భవ్య కే.ఆర్.రోషి కుశాల్ జైస్వాల్ గార్ల ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని అధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్ళి ఓట్ చోరీ ప్రజలకు వివరించి, సంతకాలు సేకరించారు..ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ దొంగ హామీలు,దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ ప్రతి ఏట యువతకు 2,కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను బిజెపి ప్రభుత్వం మోసం చేస్తుంది అన్నారు,మోడీ సర్కార్ ఈసీ కుమ్మకై దేశ ప్రజల ఓట్లను దొంగిలించడం సిగ్గుచేటు అన్నారు...ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు,మర్రి శివ,కోడి రెక్కల వినోద్,దేశ బోయిన రామకృష్ణ,sk సొందు,కాసాని సతీష్,సమ్మటి గాయత్రి,పిట్టల సాయి,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలి

- 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల తనిఖీ కోసం 4 బృందాలు ఏర్పాటు
- ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** సెప్టెంబర్ 26 లోగా ఖమ్మం జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసేందుకు డిసిపిఓ, డివైఎస్ఓ, డి.డబ్ల్యూ.ఓ, ఏడి అగ్రికల్చర్ ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో వైద్య శాఖకు సంబంధించిన ప్రోగ్రాం అధికారులు, సినియర్ అసిస్టెంట్,ఇతర వైద్య సిబ్బంది ఉంటారని అన్నారు. ప్రతి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రి భవన ప్లాన్, ఆక్యూపెన్సి సర్టిఫికేట్,ట్రేడ్ లైసెన్స్, ఫైర్ శాఖ ఎన్.ఓ.సి.,బ్లడ్ బ్యాంక్ లైసెన్సు, ఆసుపత్రి భవనం ఎత్తు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్టేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,ఎపిఎంసిఈ, ఫార్మసీ లైసెన్సు,అంబులెన్స్ ఫిట్నెస్ రిజిస్ట్రేషన్,పిసిపిఎన్.డి.టి యాక్ట్ రిజిస్ట్రేషన్ వంటి అన్ని పత్రాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో ఉన్న ఇన్ ఫ్రా,ఎక్విప్మెంట్, స్టాఫ్ వివరాలు,రాత్రి పూట వైద్యులు అందుబాటులో ఉంటున్నారా,డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది వంటి అన్ని అంశాలను పరిశీలించాలని అన్నారు. ఆసుపత్రి స్పెషాలిటీ కోడ్ ప్రకారం ఎక్విప్మెంట్ ఉందో లేదో చెక్ చేయాలని అన్నారు.ప్రైవేట్ ఆసుపత్రులను పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్ లను ముందే తయారు చేసుకుని తీసుకొని రావాలని అన్నారు. ఆసుపతులను తనిఖీ చేసి సమగ్ర వివరాలు పరిశీలించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రికి సంబంధించి తనిఖీ సమయంలో గుర్తించిన మేజర్, మైనర్ పొరపాట్లు సంబంధించి సంపూర్ణ వివరాలు రిపోర్ట్ లో ఉండేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డి.డబ్ల్యూ.ఓ. కె.రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓ విష్ణువందన,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్సుకు సుస్తి పేసెంట్ ల కుస్తీ

- పసుమర్తి పిర్యాదు కు కలెక్టర్ స్పందన




**నేలకొండపల్లి. సెప్టెంబర్. 19 (ప్రజా జ్యోతి):** నేలకొండపల్లి ఆసుపత్రి ని వెంటాడుతున్న అంబులెన్సు ఇబ్బందులు మోరాయిస్తు తరచు రిపైర్ ల కు గురి కావటం హైదరాబాద్ కు తీసు కెళ్లి బాగుచేపించటం జరుగుతుంది.ఆ సమయం లో నేలకొండపల్లి కీ వచ్చే పేషెంట్ లకు,ఖమ్మం తీసుకెళ్ళే పేసెంట్ ల కు ఇబ్బంది పడుతున్నారు, ఒకే సారి అవసరం రావటం కూసుమంచి,ముదిగొండ ఖమ్మం రూరల్ నుండీ అంబులెన్సు లు రావాలి అక్కడ బిజీ గా ఉంటే ఇంకా కష్టం ఈ పరిస్థితి గమనించి ప్రైవిట్ అంబులెన్సు కుడా నేలకొండపల్లి లో అందుబాటులో కీ వచ్చాయి.మంత్రి స్పందించి నూతన అంబులెన్సు ను ఏర్పాటు చేయాలి అని మండల.ప్రజలు కోరుకుంటున్నారు. ఇట్టి విషయం పై కలెక్టర్ కు వాట్సాప్ ద్వారా పిర్యాదు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు పసుమర్తి శ్రీనివాస్ స్పందించిన కలెక్టర్ అంబులెన్సు సమస్య ను పరిష్కారం చేయాలి అని అధికారులు కు అదేశం.ఈ రోజు సాయంత్రం కు అంబులెన్సు అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు, హాస్పిటల్ లో ఉన్న సమస్య లు పై కూడా అధికారులు దృష్టి పెట్టారు ప్రహరీ గోడ నిర్మాణం,నీరు నిల్వ, ఉండకుండా ఎటువంటి సమస్య లు లేకుండా ప్రక్షాళన మొదలు పెట్టారు.

## భూక్య కోటయ్యకు నివాళులు అర్పించిన మాజీ సర్పంచులు



**కారేపల్లి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధి లోని మాణిక్యరం గుడి తండా గ్రామానికి చెందిన రైతు భూక్య కోటయ్య (49) శుక్రవారంగుండెపోటుతో మరణించినారు. కోటయ్య మృతదేహానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించిన మాణిక్యారం, ఎర్రపాడు గ్రామపంచాయతీల మాజీ సర్పంచులు కుర్సం సత్యనారాయణ, భూక్య రంగారావు, భూక్య సైదా, ధారావత్ కిషన్,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ దారావత్ బద్దులాల్, గ్రామ పెద్దలు కరపాటి.సీతారాములు ఈదర కోటేశ్వరావు భూక్య హుస్సేన్ చిన్న,వచ్చా,జాత,పులి సింగ్,అరుదు రాంబాబు,గన్యా,చంద్రు,వెంకట్రావు, వస్త్రం ప్రభాకర్, నాగు, కృష్ణ ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు.

## తల్లాడ తహశీల్దార్ గా కరుణాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**తల్లాడ, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి ):** తల్లాడ తహశీల్దారుగా టీ.కరుణాకర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. చింతకాని నుండి బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన తహశీల్దార్ సురేష్ కుమా ర్ ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నేపథ్యంలో కరుణాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

## కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

- సెప్టెంబర్ 22న చలో ఎస్పీడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**కారేపల్లి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ కళాశాలలో శుక్రవారం నాన్ టీచింగ్,వర్కర్స్ అసోసియేషన్. ఆధ్వర్యంలో లంచ్ బ్రేక్ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కర్లను ఉద్దేశించి టీయుసిఐ జిల్లా సహా కార్యదర్శి ఆవుల అశోక్ లు మాట్లాడుతూ సెప్టెంబర్ 22న కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యకు కనుగుణంగా పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేస్తూ వర్కర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు 2016 లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పించినా, ఒకపక్క ప్రభుత్వ హాస్టల్లో పర్మినెంట్ వర్కర్లకు వేలాది రూపాయల జీతాలు ఇస్తూ, రోజుకు 12 నుంచి 14 గంటలు పని చేస్తున్న వీరికి మాత్రం 9750 రూపాయల జీతం ఇవ్వడం తగునా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందుకే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, చిన్న ఉద్యోగులు పాలకవర్గ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఒక బలమైన పోరాటాలు, ఉద్యమాలు ద్వారా మాత్రమే తమ జీవితాలను మెరుగు చేసుకుంటారని వారన్నారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ ఏరియా కార్యదర్శి సక్రు, కేజీబీవీ ఎస్ ఓ ఝాన్సీ సౌజన్య సిబ్బంది సుధారాణి, విజయలక్ష్మి,చంద్రమ్మ, కమలి,మరియమ్మ,సుజాత, తిరపమ్మ, శైలజ తదితరులుపాల్గొన్నారు.

## పెరిగిన కమ్యూనిస్టుల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ

- ► బిజెపితో ఎప్పటికైనా ప్రమాదమే
- ► సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక దేశంలో రోజు రోజుకు కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని పెరిగిన అవసరాలకు అనుగుణంగా జాతీయ మహాసభల్లో కార్యాచరణ రూపొందించనున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. పార్టీ –విస్తరణ, సైద్ధాంతిక అవగాహన, ప్రజా పోరాటాలే ఎజెండాగా మహాసభలు జరగనున్నాయన్నారు. శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ సిపిఐ 25వ జాతీయ మహాసభలు ఈనెల 21 –నుంచి 25 వరకు ఛండిఘర్లో జరగనున్నాయన్నారు.ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో వివిధ ప్రాంతాల్లో పార్టీ పరిస్థితులు, విస్తరణపై దృష్టి సారించాలని ఎజెండా రూపొందించడం జరిగిందన్నారు.యువతరానికి కమ్యూనిస్టు సిద్ధాంతం –పట్ల అవగాహన కలిగించేందుకు విస్తృతంగా సైద్ధాంతిక ప్రచారాన్ని నిర్వహించాలని దీనితో పాటే భారతదేశంలోని రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని సిపిఐ భావిస్తుందని ఆయన తెలిపారు.21వ తేదీన మొహలీలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభతో సమావేశాలు ప్రారంభం కానున్నాయన్నారు. బిజెపితో దేశానికి ఎప్పటికైనా ప్రమాదమేనని ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించిందని, ప్రభుత్వ రంగాన్ని సైతం ప్రైవేటీకరిస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుందన్నారు. ముఖ్యంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తే సంపద కొద్ది మంది చేతుల్లో పొగుపడుతుందని ఇది భవిష్యత్తులో దేశంలో అశాంతికి దారి తీస్తుందని హేమంతరావు తెలిపారు. ప్రజా పోరాటాలు మాత్రమే ప్రజా సమస్యలను పరిష్కరించగలవని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా ప్రతినిధి వర్గం శనివారం సాయంత్రానికి మొహలీ చేరుకుంటుందని ఈ జిల్లా నుంచి ఎనిమిది మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన – సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వేంసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శిబిరం

- వైద్యాధికారి ఇందు ప్రియాంక



**వేంసూరుసెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ):** శుక్రవారం వేంసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి ఇందుప్రియాంక ఆధ్వర్యంలో భరణి పాడు గ్రామం లో ఈరోజు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరం లో 41 మందికి వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు చికిత్స, మందులు అందజేయడం జరిగింది శిబిరం నకు హాజరు అయిన ప్రజలకు వర్షకాలం లో వచ్చే వ్యాధులు పై అవగాహనా కల్పించారు జ్వరం రాగానే స్థానిక ఆరోగ్య సిబ్బంది వద్ద చికిత్స తీసుకొని రెండు రోజుకు తగ్గక పోతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు రావాలని తెలియజేసారు ఈ కార్యక్రమం లో గ్రామం లో కూడా గృహ సందర్శన చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్థానిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల కేంద్రంలో ఉన్న PHC ని CHC గా ఏర్పాటు చేయాలి

- వైద్య సమస్యల పరిష్కరించాలి.
- PYL-POW డిమాండ్.



**కారేపల్లి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేం ద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో శుక్రవారం పి వై ఎల్ నా యకులు సందర్శించి, డాక్టర్ బి సురేష్ తో చర్చించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్,పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి లు మాట్లాడుతూకారేపల్లిలో ఉన్న PHC ని CHC గా మార్చి వైద్య సేవలు అందించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన కారేపల్లి మండలానికి మరొక పి హెచ్ సి హాస్పటల్లో ఏర్పాటు చేయాలి. అలానే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు వైద్య,పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి గ్రామాలలో దోమలు నివారణకు బ్లీచింగ్ పౌడర్ పాగింగ్ చర్యలు చేపట్టాలని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని, ఖాళీగా ఉన్న ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్ ఆశా వర్కర్ ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్, శోభ, పి వై ఎల్,పి ఓ డబ్ల్యు డివిజన్ అధ్యక్షులు ఇస్లావత్ రమేష్, ఇస్లావత్ స్వాతి పాల్గొన్నారు.

## షూటింగ్, రన్నింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన జైపాల్ రెడ్డి



**తల్లాడ, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని నారాయణ పురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి నరసింహారెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమారుడు జైపాల్ రెడ్డి జిల్లాస్థాయిలో షూటింగ్, రన్నింగ్ లో పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. జైపాల్ రెడ్డి వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా షూటింగ్, రన్నింగ్ లో మంచి ప్రతిభ కనబరచుతూ అంచె లంచెలుగా ఎదిగాడు. మణుగూరులో జరిగిన ఎన్ సీసీ జిల్లాస్థాయి పోటీల్లో షూటింగు, రన్నింగ్ లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్నికైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థికి గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు. తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన విద్యార్థి మంచి ప్రతిభ కనబరచడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీసిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని,ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు,డి.టి. అన్సారీ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఫ్రం వేస్ట్ లో త్రివేణి కిడ్స్ ప్రతిభ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక త్రివేణి విద్యార్థులు రకరకాల ఉపయోగకరమైన వస్తువులను వేస్ట్ మెటీరియల్ తో తయారుచేసేలా ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇండ్లలోని వివిధ వేస్ట్ మెటీరియల్ తో అందమైన ఆకర్షణీయమైన వస్తువులను తయారు చేసి ఈరోజు పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం గురించి త్రివేణి విద్యా సంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉపయోగం లేదని మనం పారేసే వస్తువులను లేదా వ్యర్థాలను తిరిగి ఉపయోగించి, వాటితో కొత్త,ఉపయోగకరమైన లేదా అందమైన వస్తువులను సృష్టించడమే బెస్ట్ ఫ్రం వేస్ట్ అని ఇది పర్యావరణాన్ని కాపాడటానికి, వ్యర్థాలను తగ్గించడానికి, మరియు రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి ఒక మంచి పద్ధతి అని తెలియజేశారు.ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వ్యర్థాలను ఉపయోగించి కొత్త, వినూత్నమైన వస్తువులను తయారు చేయడం, వ్యర్థాలను జన సంచారక ప్రదేశాలకు పంపడాన్ని తగ్గించడం, తద్వారా పర్యావరణాన్ని రక్షించడం, పాత,పనికిరానివిగా కనిపించే వస్తువుల నుండి విలువైన వస్తువులను సృష్టించడం, ప్లాస్టిక్ బాటిళ్లను కత్తిరించి, రంగులు వేసి అందమైన కుండీలుగా, లేదా డబ్బాలుగా మార్చవచ్చు అని ఇది వ్యర్థాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడుతుంది అని వస్తువుల పునర్వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తుంది అని బెస్ట్ ఫ్రం వేస్ట్ వల్ల ఉపయోగాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్
- విద్యార్థులు సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్
- విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- డివైఎఫ్ఐ రాష్ట్ర ఉప అధ్యక్షుడు షేక్ బసురుద్దీన్







**నేలకొండపల్లి. సెప్టెంబర్.19( ప్రజా జ్యోతి ):** ఎస్ఎ ఫ్ఐ పాలేరు డివిజన్ 18వ మహాసభలు నేలకొండపల్లి కేంద్రంగా గాదే వరుణ్ కుమార్, హరీష్,నికిత అధ్యక్షతన నిర్వహించటం జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ బషీరుద్దీన్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ,1970 డిసెంబర్ 30 కేరళ తిరువనంతపురంలో ఏర్పడిన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల సమరశీల పోరాటాలు సాగిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తుంది,అధ్యయనం పోరాటం లక్ష్యంతో విద్యార్థులందరూ ముందుకు పయనించాలని అధ్యయనం అంటే పుస్తకాల చదువులే కాదని ప్రతి సమస్యను అధ్యయనం చేయాలని ప్రతి సమస్యను దాని మూలాలతో సహా పరిష్కారానికి పోరాడాలని, శ్రీశ్రీ గారు చెప్పినట్టు కొంతమంది యువకులు పావన నవ జీవన బృందావన నిర్మాతలు అనే విధంగా విద్యార్థులు అందరూ కూడా మంచి నడవడికతో,ఉద్యమ స్ఫూర్తితో, సమస్యలను ప్రతిఘటిస్తూ,ముందుకు సాగాలని,జీవితాన్ని ప్రేమిస్తాం,మరణాన్ని ప్రేమిస్తాం మేము మరణించి ఎర్ర పూల వనంలో పూలే పూస్తాం, నిప్పు రవ్వల మీద నిద్రిస్తాం,ఉరికాం బాన్ని ఎగతాళి చేస్తాం అని ఉరికంబాని సైతం చిరునవ్వుతో ముద్దాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో నడవాలని,నా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని అమరుడైన అస్సాం పులిబిడ్డ నిరంజన్ తాలుకాదారు ఆశయాల దిశగా పయనించాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ఎర్రని బీహార్ ముద్దుబిడ్డ అవినాష్ చౌహాన్ ఆశయాలు దిశగా ముందుకు సాగాలని వారు తెలియజేశారు,విద్యార్థులు సోషల్ మీడియాలో చూసే రిల్ హీరోలని కాదు, పుచ్చలపల్లి సుందరయ్య, సీతారామయ్య చూరి భగత్ సింగ్,వంటి రియల్ హీరోలని చూసి ఇన్స్పైర్ కావాలని ముందుకు సాగాలని తెలియజేశారు, విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నటు వంటి నూతన విద్యా విధానం 20 20 రద్దు చేయాలని,పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8000 కోట్లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని లేదంటే స్థానిక ఎలక్షన్లో విద్యార్థుల చేతుల్లో ఎదురు తప్పదని వాళ్ళు హెచ్చరించారు వెంటనే హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది నెలలకు సంబంధించినటువంటి మెస్ బిల్లులు కాస్మోటిక్స్ ను వెంటనే విడుదల చేయాలని వారు తెలియజేశారు,నిరంతరం సమస్యల ఊబిలో చిక్కుకుపోయిన హాస్టల్ విద్యార్థులకు వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి తరగతికి ఉపాధ్యాయులను నిర్మించాలని, ప్రభుత్వాలు ప్రైవేట్ విద్యాసంస్థలు తొత్తులుగా మారకుండా ప్రభుత్వ విద్యారంగా కళాశాలలో పాఠశాలలపై దృష్టి సారించాలని నానాటికి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వ బడులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం దేనిని వాళ్ళు తెలియజెప్పారు వెంటనే ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించాలని విద్యాశాఖ మంత్రి నియమించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు కొమ్ము శ్రీను, బోనకల్ మండల నాయకుడు మర్రి సాయి కుమార్,గోపి,రాము ప్రవీణ్,మనీషా, సరిత మధు,రవి,అఖిల్, శివ,విజయేంద్ర ప్రసాద్, గోపి,నిఖిల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి,కూసుమంచి ఖమ్మం రూలర్ మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కల్లూరు ఓటర్ల జాబితా శరవేగంగా తీవ్ర సవరణ ప్రక్రియ ప్రారంభం

**కల్లూరు సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రం రానున్న స్థానిక ఎన్నికల్లో భాగంగా కొత్తగా 18 సంవత్సరాలు నిండిన అర్హత కలిగిన ప్రతి ఒక్క పౌరులు దరఖాస్తులు చేసుకోవచ్చని 18 సంవత్సరాల లోపు ఓటు హక్కు కలిగిన ఉన్న వారిని తొలగించే విధంగా ప్రక్రియ శరవేగంగా నిర్వహిస్తున్నారు. కల్లూరు తాసిల్దార్ కార్యాలయంలో గతంలో జరిగిన పొరపాట్లు అవకతవకలను నియంత్రించేందుకు ఓటర్ల తీవ్ర సవర్ణ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేస్తున్నారు కల్లూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అర్హత ఉన్న ప్రతి ఒక్క పౌరుడు 18 సంవత్సరాల నుండి ఓటర్ల జాబితాలో చేర్చే విధంగా చూడటం , ఓటర్లు తప్పులు పొరపాట్లు సరి చేయటం, పేరు చిరునామా లింగం, వయసు మొదలైన వాటిలో తప్పులు ఉంటే సవరణ ఓటర్ల జాబితాలో మరణించిన వారి లేదా వలస వెళ్లిన వారిని పేర్లు తొలగించే విధంగా తీవ్ర సవరణ ప్రక్రియ లో భాగంగా ఉంటుందని సవరణ కాల పరిమితి నిర్ణయించిన గడువులోపు దరఖాస్తులు స్వీకరించుట గడువు ముగిసిన తర్వాత దరఖాస్తులు పరిగణలోకి తీసుకోవటం వంటి ఈ ప్రక్రియలో భాగంగా ఉంటాయని దరఖాస్తు విధి విధానాల్లో భాగంగా సంబంధిత ఫారములు ఫామ్ సిక్స్ సెవెన్ ఎయిట్ ఎయిట్ ఏ దరఖాస్తులు నింపి సమర్పించాలి. ఆన్లైన్ లేదా బూతులు బూతులు లెవెల్ అధికారులు ద్వారా దరఖాస్తు చేయవచ్చని కల్లూరు మండలంలోని పట్టణాలు గ్రామాలు విద్య సంస్థలు ప్రజా ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవచ్చు ఇటువంటి ప్రక్రియను త్వరగా అధికారులు పూర్తి చేస్తున్నారు.




## హుస్సేన్ దశ దిన కర్మలో పాల్గొన్న డాక్టర్ మట్ట



**కల్లూరు సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి:** కల్లూరు మున్సిపాలిటీ వాచ్య నాయక్ తండ కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ పెద్ద హుస్సేన్ దశదినకర్మలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తాను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేని అహర్నిశలు గెలుపు కోసమే పోరాడిన వ్యక్తిని అటువంటి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేసే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు కావలసిన సౌకర్యాలు అందించే దిశగా ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను నిరుపేదలను గుర్తించి వారికి కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే విధంగా కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందు ఉండాలని సమస్య ఉన్నచోట గుర్తించి పరిష్కార దిశగా వెంటనే మార్గాలను చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్, తక్కెలపాటి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతులు, కృష్ణ ,శివ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ వోసీ మంజూరు పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన కొమ్ము ముత్తయ్య కూతురు ఆద్విత నందనకు నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) లో అత్యవసర శస్త్ర చికిత్స కోసం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2లక్షలకు ఎల్ ఓ సీ పత్రం మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధిత కుటుంబానికి.. ఎంపీ రామసహాయం అందజేశారు. ఇటీవల బాలిక తల్లి దండ్రులు ఎంపీని కలిసి క్రానియల్ రీమోడలింగ్ ఆపరేషన్ చేయించాల్సి ఉందని, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా విన్నవించగా వెంటనే స్పందించి ఈ మేరకు మంజూరు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మెదడు ఎదుగుదలకు అనుకూలంగా తల ఆకృతి మార్పు కోసం జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతం కావాలని, ఆ చిన్నారి పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**కారేపల్లి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని బజ్జా తండ గ్రామానికి చెందిన బానోతు బద్రు సింగ్ (50) గత మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వెంటనే భద్రు సింగ్ ని వైద్యం నిమిత్తం ఖమ్మం ఆసుపత్రి తరలించారు. గత మూడు రోజుల నుంచి చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినాడు. మృతునికి భార్య, కుమారుడు,కుమార్తె కలదు.

## వారం రోజులలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన సర్వేపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్,ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన సర్వేపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వేలో భాగంగా ఖమ్మం జిల్లాలో 571 గ్రామాలలో ఇప్పటి వరకు 69 శాతం 30,434 మేరకు సర్వే పూర్తి చేయడం జరిగిందని,పెండింగ్ 13,663 ఇండ్ల సర్వే ప్రక్రియ మరో వారం రోజులలో 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే పూర్తి చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అవుతాయన్నారు. దీనితో మరిన్ని ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవచ్చన్నారు.గ్రామ పాలన అధికారులు విధులలో చేరిన నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పర్యవేక్షణ చేసి, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎంపిడివో లు,ఎంపీవో లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :** ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో,ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల మాదిరిగానే షూస్ వేసుకుని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలని సంకల్పంతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 1 నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పొంగులేటి ఆదేశాల మేరకు కాకరవాయి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో షూ పంపిణీ చేస్తున్నామని ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతుల నాగేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్లు గుండాల లింగయ్య, గూడూరు ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మోరపాక నాగయ్య, గూడూరు ఉమామహేశ్వర్, వీరబోయిన గంగయ్య, మాజీ సర్పంచ్ నల్లగట్టు ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, దోనెపల్లి వెంకన్న , గుండాల యల్లయ్య, కొత్తపల్లి మల్లయ్య, గుండెబోయిన ముత్తయ్య, సురిగి రాములు, కొలిశెట్టి వెంకటేశ్వర్లు, వేదం బాబ్జి, ధర్మపురి ముత్తయ్య, బండారి శ్రీను, కాంగ్రెస్ యువజన నాయకులు ఏనుగంటి కృష్ణ, ధామర్ల సతీష్, మక్కాల శ్రీకాంత్, దుషర్ల నరేష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగార్జున రావు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా

- పెండింగ్ వేతనాలు బిల్లులు చెల్లించాలి ఏఐటియుసి.



**కల్లూరు సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :** కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కన్వీనర్ ఏఐటీయూసీ నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ కల్లూరు మండలంలో డిసెంబర్ నుంచి సెప్టెంబర్ నెల వరకు 50 లక్షల వరకు బిల్లులు వేతనాలు పెండింగ్ ఉందని వెంటనే అందించాలని లేనిచో దసరా సెలవులు తర్వాత కోడిగుడ్డు బంద్ చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నెల వేతనాలు ఐదో తేదీలోపు చెల్లించాలని బీమా సౌకర్యం, ఏకరూప దుస్తులు ,అందించాలని అదేవిధంగా పాఠశాల స్వీపర్లకు నేరుగా ఖాతాలలో జమ చేయాలనికోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు , మధ్యాహ్నం భోజన కార్మికులు సత్యవతి, వెంకటలక్ష్మి , రమాదేవి, అప్పమ్మ ,రేణుక అలివేలు, పాఠశాల స్వీపర్ల సంఘం మలేఖ, స్వరూప, మల్లయ్య, పిచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండలంలో చౌక దుకాణాల తనిఖీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా పౌర సరఫరాల అధికార్,ఖమ్మం ఆదేశముల మేరకు ది శుక్రవారం ఖమ్మం జిల్లా ఎర్రుపాలం మండలం లోని చౌకదుకాణాల తనికి లో భాగంగా ఉప తహశీల్దార్, పౌర సరఫరాల మధిర క్షేత్ర పరిశీలనా చేయగా ఎర్రుపాలెం మండలం చొప్పకట్ల పాలం గ్రామము చౌక దుకాణం నెం.2246012 నందు సెప్టెంబర్ మాసమునకు మొత్తం..137.38 క్వింటాళ్లు కేటాయించగా, 64.50 క్వింటాళ్లు బౌతిక వ్యత్యాసం, మామునూరు చౌక దుకాణం నెం.2246013 నందు మొత్తం..122.59 క్వింటాళ్లు కేటాయించగా 67.65 క్వింటాళ్లు బౌతిక వ్యత్యాసం, రాజుల దేవరపాడు చౌక దుకాణం నెం.2246023 నందు మొత్తం..106. 20 క్వింటాళ్లు కేటాయించగా 53.48 క్వింటాళ్లు మొత్తం కు గాను 185.63 క్వింటాళ్లు భౌతిక వ్యత్యాసం గుర్తించడం జరిగినది మరియు చౌక దుకాణం నెం.2246012 ఒరిజినల్ డీలర్,2246013, 2246023 ఇంచార్జి డీలర్ అయినటువంటి మేచర్ల. శ్రీనివాస రావు తండ్రి నారయణ పై 6ఎ కేసు నమోదు చేయనైనది మరియు చట్టపర చర్యలు తీసుకొనబడును.సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామములో కంప. బాలాజీ అను వారి ఇంటి వద్ద నిలువ చేయబడిన 8.00 క్వింటాళ్ల అర్హులైన లబ్దిదారులకు చెందవలసిన పిడిఎస్ బియ్యంను పౌరసరఫరాల గిర్దావర్, సత్తుపల్లి మరియు టాస్క్ ఫోర్స్ బృందం తో పాటు గుర్తించి జప్తు చేసి, కంప.బాలాజీ అను వారిపై 6ఎ కేసు నమోదు చేయనైనది.కావున జిల్లాలోని అన్నీ చౌక దుకాణాముల డీలర్లు, అర్హులైన లబ్దిదారులకు చెందవలసిన పిడిఎస్ బియ్యంను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే వారిపై తగిన చట్టపర చర్యలు తీసుకొనబడును లబ్దిదారులు ఎవరైను పిడిఎస్ బియ్యంను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన యెడల వారి పై కూడా తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేయనైనది.

## ప్రభుత్వ పథకాలను క్రైస్తవులకు కేటాయించాలి

- టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ సుదర్శనం



**తల్లాడ, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి ):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను పాస్టర్లతో పాటు క్రైస్తవులకు ప్రత్యేక నిధిని కేటాయించాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం డేవిడ్ సుదర్శన్ పేర్కొన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక పాస్టర్ నతానీయేలు చర్చిలో యోహాను అధ్యక్షతన బూర్గంపాడు మండల ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ఆయన హాజరై మాట్లాడా రు. క్రైస్తవులు అన్ని రంగాల్లో వెనకబడ్డారని వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం టిసిసి నియోజకవర్గ అధ్యక్షుడు ప్రసాద్, రాష్ట్ర కన్వీనర్ ఎం నిరీక్షణరావు, కె. సుశీశ్వరావు, సేవకులు పాల్గొన్నారు.

## మేకలతండా ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**కారేపల్లి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి (మేకలతండా) బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు,మహిళా బోధనా సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుక జరుపుకున్నారు. పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు.వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరమణ,డిప్యూటీ వార్డెన్ ఇస్లావత్, హచ్యా నాయక్, సూర్య,కనకదుర్గ,ప్రమీల, భవాని,కళ్యాణి,నీరజ,మానస,ద్రౌపతి,నాగమణి, భవాని, మోహన్, సక్రం, బాలు, భీమ,చంద్రయ్య, శ్రీరామ్, భాస్కర్ రావు ,తులసీదాస్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

